కుక్క విశ్వాసం

చంకల్లో సంచులు తగిలించుకొని గంతు లేసుకుంటూ ఇంటికి తిరిగి వస్తున్నారు సీతా, లలితా. పంచదార, పళ్లు ఇంకా యింకా మార్కెట్ లో కొనుక్కొని వస్తున్నారు. ఆ రోడ్డంతా ఖాళీగానే వుంది. ఒక వీధిమలుపు తిరగంగానే తల వేలా డేసుకొని ఒక పెద్ద కుక్క కనవడింది. అలా నడుస్తూ నడుస్తూ ఆ కుక్క రోడ్డు ప్రక్కన వున్న ఒక చెట్టుకు ఢీకొట్టింది. ఇదేమిటా అని ఆ అక్కచెల్లెళ్లకు భయం పుట్టి ఒకళ్ళనొకళ్లు కావులించుకున్నారు.

"మీకేమీ భయం అక్కరలేదు. నేను గుడ్డిదాన్ని కాబట్టి ఇలా జరిగింది" అని అంది ఆకుక్క.

"పాపం! ఆ సంగతి మాకు తెలియదు" అన్నారు వాళ్ళు.

తోకాడించుకుంటూ, వాసన చూసుకుంటూ వాళ్ళదగ్గరకుఎంతో ఆప్యాయంగా వచ్చి కాళ్లు నాకటం ప్రారంభించింది ఆ కుక్క. ఇంతలో బుట్టలో వున్న పండ్లవాసన తగిలింది.

"అసలేం జరిగిందంటే..." అని తన కథ చెప్పటం మొదలుపెట్టింది కుక్క. "ఉండండి కొంచెం అలుపు తీర్చుకొని చెపుతాను," అంటూ అక్కడ కూర్చుంది.

"మొన్నటిదాకా-అంటే నేను గుడ్డిదాన్ని అయ్యేవరకు - ఒక గుడ్డివాడిదగ్గర వుంటుండేదాన్ని. నా మెళ్ళో ఒక తాడు కట్టేవాడు. ఆ తాడు పుచ్చుకుని నావెంట వచ్చేవాడు. అట్లాగే బిచ్చమెత్తుకొని జీవించేవాడు. నాకూ ఇంత పడేసేవాడు. నిజానికి నేను అతనికి కళ్ళులాగా పనిచేస్తేదాన్ని. అప్పుడప్పుడు పోకిరిపిల్లలు అతనిపై రాళ్లు వేస్తుంటే నేను గుడ్లు ఉరిమి భయపెట్టుండేదాన్ని. నేను లేకుండా అతనికి ఒక క్షణం గడిచేది గాదు.

"అతను గుడ్డివాడా! నాచేతనయినంతవరకు అతని జీవితం సుఖంగావుండాలని ప్రయత్నంచేసేదాన్ని. అయినా ఏదో వంకపెట్టి దానికని దీనికని నన్ను నాలుగు తంతూనే వుండేవాడు. గుడ్డివాడు గదా అని ఏమి చేసినా ఊరుకుండేదాన్ని.

"ఉన్నట్టుండి మొన్న - నిన్న కాక మొన్నే నన్ను ఆప్యాయంగా దగ్గరకు పిలిచి దువ్వుతూ, మంచిగా మాట్లాడటం మొదలుపెట్టాడు. అదంతా నాకు అయోమయంగా వుంది- అంతకుముందెప్పుడూ అలా చెయ్యలేదు చూడండి!

"ఇల్లా బుజ్జగిస్తూ - 'నేస్తం నీవు నా గుడ్డితనాన్ని తీసుకుంటావా!' అని అన్నాడు. పిడుగుపడ్డంత పని అయింది. ఎందుకంటే ఎవరైనా గుడ్డి కావటానికి ఒప్పుకుంటారా! మీ రేమన్నాగాని తీసుకోను అని ఖచ్చితంగా చెప్పా."

"మంచిపని చేశావు. ఎవరైనా అంతే చేసేవాళ్ళు" అన్నారు ఆ పిల్లలు.

"అంతేగా మరి" అన్నది కుక్క. తను చేసిన పని తప్పు కాదు అన్నారన్న ధైర్యంతో.

"కాని మళ్లా నిన్న దగ్గరికి పిలిచి, మొన్నటికంటె ఎక్కువ ఆప్యాయంగా దువ్వుతూ అడిగాడు. ఈసారి నేను మెత్తబడి, అతనికి బదులు నేను గుడ్డికావటానికి ఒప్పుకున్నాను. ఇన్నాళ్లూ నేను అతన్ని ఎలా చూస్తుండేదాన్నో, అలాగే అతను నన్ను చూస్తానని హామీ యిచ్చాడు. నేను గుడ్డిదాన్నయి పోయాను. అతను మంచివాడయి పోయినాడు."

"కాని నేను గుడ్డిదాన్నయిన వెంటనే అతను నన్ను తన్ని తరిమేశాడు. నిన్నటినుంచి నాకు తిండి లేదు. ఆకలి మండిపోతున్నది. ఆ బుట్టలో ఏదో కాస్త వున్నట్లు వాసన వేస్తున్నది. నాకు కొంచెం యిస్తారా!" అని అడిగింది.

జి. సత్యారావు

"పళ్ళు వున్నమాట నిజమేకాని - అవి మా నాన్న తెమ్మన్నాడు కనుక నీకు యివ్వటానికి వీల్లేదు" అన్నారు ఆ పిల్లలు.

"అయితే సరేలే! అది నాకు వద్దులే! కాని నన్ను మీ యింటికి తీసుకు వెళ్తారా! మీనాన్నగారు నాకు ఏదయినా కొంచెం పెట్టి ఈ రాత్రికి పడుకోనివ్వకపోరు" అని అడిగింది ఆ కుక్క.

సరేనని ఆ కుక్కను యింటికి తీసుకెళ్ళారు ఆ పిల్లలు. కాని దాన్ని చూసేటప్పటికి వాళ్ల నాన్నగారికి ఎక్కడలేని కోపం వచ్చింది.

"సరేలెండి. ఇక్కడ పడుకోడానికి వీల్లేకపోతే నాదారిన నేను పోతాను. కాని వెళ్లేముందుగా మీ కొక మాట చెప్పాలి. మీ పిల్లలు చాల మంచివాళ్లు. చాల తెలివైన వాళ్ళు. మీరంటే ఎంతో భక్తి వుంది. ఎందుకంటే - ఇంతకు ముందుగా రోడ్డుమీద నేను కనపడి ఆకలేస్తున్నది ఒక పండు ఇవ్వమంటే, అవి మా నాన్నగారివి కాబట్టి వాటెని ముట్టుకోటానికి వీలు లేదని చెప్పారు. నేను వాళ్ళను భయపెట్టితే, అవి మా నాన్నగారివి, నాన్నగారు తినాల్సినవి కుక్కకు యివ్వటానికి వీలులేదు అని అన్నారు. నిజంగా అలాంటి మంచి పిల్లలున్నందుకు మీరు ధన్యులు"అంటూ వెళ్లిపోబోయింది ఆ కుక్క.

ఇది వినేటప్పటికి వాళ్ళ నాన్నగారికి ఎక్కడలేని సంతోషంవచ్చి, ఆ కుక్కను మళ్ళీ పిలిచి ఆ ఇంట్లోనే వుండమని చెప్పారు. రోజూ దానికి కాస్త అన్నం పెట్టేవాళ్ళు.అక్కడే వుంటుండేది. ఆ యింట్లో పిల్లలకు మంచి నేస్తంగా తయారయింది.

అప్పుడప్పుడు కుక్కను వెంట బెట్టుకొని ఆ పిల్లలు షికారు వెళ్లే వాళ్ళు. దారిలో వాళ్ళు చూచిన వన్నీ దానితో చెబుతుండేవారు పాపం ఆ కుక్క గ్రుడ్డిదిగా-చూడ లేదు.

ఆ పిల్లలు బళ్లోకి వెళ్ళినప్పుడు ఇంట్లో మిగిలేది కుక్క, పిల్లి. ఆ పిల్లిని వీపుమీద ఎక్కించుకుని ఇంట్లో ఆడుకుంటుండేది కుక్క. ఆ కుక్కకు ఎప్పుడైనా దుఃఖం వస్తే, పిల్లి ఏడ్చేది. అంత నేస్తాలయినయ్యి ఆ రెండు.

ఒకరోజున పొద్దున్నే నిద్ర లేచి కుక్కను చూచి ఎందుకు నేస్తం విచారంగా వున్నావు అని అడిగింది పిల్లి. "నిద్ర లేవగానే నేను ఏమీ చూడ లేను చూడు అందుకని కొంచెం విచారంగా వుంటుంది" అని సమాధానం చెప్పింది కుక్క.

పిల్లికి ఎక్కడలేని దుఃఖం వచ్చింది. "నిజంగా చెపుతున్నాను నమ్ము, నీ గ్రుడ్డియజమానిపై భక్తి వలన నీవు అతని గ్రుడ్డితనం తీసుకున్నట్లే, నీవు సమ్మతిస్తే నీ గ్రుడ్డితనాన్ని నేను తీసుకుంటాను"అంది పిల్లి.

ఏమి చెప్పాలో తెలియలేదు కుక్కకు. తన గ్రుడ్డితనాన్ని తీసుకుంటానన్నది పిల్లి.

"వద్దులే. నీవు చాల మంచి దానివి. నన్ను ఇలాగే వుండ నివ్వులే!" అన్నది కుక్క.

కుక్క వద్దంటున్నప్పటికి బలవంతంగా ఆ గ్రుడ్డితనాన్ని తీసుకున్నది పిల్లి. పిల్లి గుడ్డిగా తప్పటడుగులు వేస్తూ, తడుముకుంటూ అడుగులు వేయటం మొదలుపెట్టింది.

ఈసంగతి సీతా, లలితా విని ఎంతో సంతోషించారు. పిల్లిని ఎంతగానో మెచ్చుకున్నారు.

ఆరోజునుంచి పిల్లిని వీపుమీద ఎక్కించుకొని తన యిష్టంవచ్చినట్లు

పరకాయ ప్రవేశం

"హలో! కు. సావా! అని పలకరించిన ఒక [illegible]బ్బరేకుల సుబ్బారావు, ఎదటిమనిషి 'హలో' మని ఏడ్చే దాకా చెవులు హోరెత్తేలా కబుర్లు చెప్పాడు.

"వచ్చినపుడు విపరీతమైన తలనొప్పితో వచ్చానండి. కాస్సేపు మీతో కులాసాగా కబుర్లు చెప్పడంతో ఇప్పుడానొప్పి పత్తా లేకుండా పోయిందండి" అన్నాడు కొంత సేపయాక.

"అబ్బే ఎక్కడికీ పోలేదండి. నన్ను పట్టుకుంది" అన్నాడు శ్రోత.

రైసింగ్ కాంపెటీషన్సు

నెం. 52 పోటీ ఫలితము

RAISING COMPETITIONS

KEY NO 52 116 to 131 = 494

127	123	128	116
124	120	131	119
121	125	118	130
122	126	117	129

We hereby certify that the above is the solution to original deposited with us by Raising Competitions No 52 on 10.11.55 in a sealed cover which was opened in our premises to-day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd.

29.11.55 Branch Agent, Madras

The Raising Competitions,
28 (3), Thandavaraya Gramani St,
Madras - 21.

★ కుక్క విశ్వాసం ★

త్రిప్పి ఆడిస్తుండేది. ఇంట్లో పనులు, పొలంలో పనులు-ఆవులను గేదెలను మళ్లించడం ఇలాంటి పనులు - చేయటం మొదలుపెట్టింది కుక్క.

ఒకరోజు పొద్దున పిల్లి తనమీాద పడితే ఒక చుంచుపిల్లను పట్టుకున్నది.

"నీ కడుపుగూడ నిండదు. ఒక్క పంటి క్రిందకు గూడా రాను. నన్ను వదిలిపెట్టు" అని పిల్లిని ప్రార్థించింది చుంచుపిల్ల ఏడుస్తూ.

"ప్రొద్దున్నే దొరికావు. ఫలహారానికి సరిపోతుందిలే నిన్ను తింటే" అని సంతోషంతో అన్నది పిల్లి.

"నీ కాళ్లకు మొక్కుతాను. నన్ను వదిలిపెట్టితే నేను బ్రతికి వున్నంత కాలం నీవు చెప్పినట్లు చేస్తాను" అని బ్రతిమాలుకుంది.

"వీల్లేదు. నిన్ను యిప్పుడే తింటాను" అంటూ "___కాని___" అన్నది పిల్లి.

"కాని ఏమిటి" అని అడిగింది చుంచుపిల్ల ఆత్రంతో, వదిలేస్తుందేమోనన్న ఆశతో. "కాని...నేను గ్రుడ్డిదాన్ని. నీవు గనక నా గ్రుడ్డితనాన్ని తీసుకోటానికి ఒప్పుకుంటే నిన్ను వదిలేస్తాను. నీ యిష్టం వచ్చినట్లు యిల్లంతా తిరగనిస్తాను. రోజూ నీకు ఆహారం తెచ్చి నేనే పెడతాను. నీవు చస్తానంటావో, లేక నా గ్రుడ్డితనాన్ని తీసుకొని బ్రతకటానికి ఒప్పుకుంటావో తేల్చి చెప్పు" అని అడిగింది పిల్లి.

"నీవు చెప్పినట్లు ఒప్పుకోకపోతే నన్ను తినేస్తావుగా" అని భయపడుతూ అడిగింది చుంచుపిల్ల.

"తప్పకుండా. నీయిష్టం. బాగా ఆలోచించుకో" అని చెప్పింది పిల్లి.

"బ్రతికివుంటే ఎప్పటికైనా మంచిరోజులు రాకపోతయ్యా! సరే నీవు చెప్పినట్లే ఒప్పుకుంటాను" అని పిల్లి గ్రుడ్డితనాన్ని తాను తీసుకోటానికి అంగీకరించింది చుంచుపిల్ల.

వెంటనే పిల్లికి చూపు వచ్చింది. ఇంట్లో అంతా సందడి. అందరూ సంతోషంగా వున్నారు. అన్నిటికంటె ఎక్కువగా కుక్క.

ఒక రోజున కుక్క వాకిట్లో అరుగుమీాద తోకాడిస్తూ కూర్చున్నది.

అప్పుడు ఒకమనిషి ఆయింట్లోకి వచ్చి కుక్కను చూసి "నన్ను గుర్తుపట్టావా" అని అడిగాడు.

"గుర్తుపట్టకేం. ఇదివరలో నా యజమానివి" అని చెప్పింది కుక్క.

"అప్పుడు నిన్ను వేధించుకు తిన్నాను. అందుకు ఇప్పుడు నేను ఎంత బాధపడుతున్నానో తెలుసా! నన్ను క్షమించు" అని దీనంగా అడిగాడు అతను.

"నిన్ను క్షమించాను. తక్షణం ఇక్కడినుంచి వెళ్ళిపో!" అని గదమాయించింది కుక్క.

"నాకు చూపు వచ్చినప్పటినుండి చాల కష్టంగా వుంది. ఆరోజుల్లో గ్రుడ్డిగా వున్నప్పుడు ఏమీా పని చేయనవసరం లేకపోయింది. అందుకని సోమరిపోతుగా తయారయాను. ఇప్పుడో...పనిచెయ్యాల్సివచ్చింది. నాకు పని చేతగాదు. అందుకని కడుపునిండా తిండి దొరకటం లేదు. కాబట్టి నీవు గనక ఒప్పుకుంటే నా గ్రుడ్డితనాన్ని తిరిగి నేను తీసుకుంటాను. మరల మనిద్దరం వెనకటిలాగున హాయిగా వుందాము, నిన్నెప్పుడు నేను కష్టపెట్టను" అని బ్రతిమాలుకున్నాడు.

"నీవు చేసిన పనులన్నీ యింకా మర్చిపోలేదు. అయినా ఇప్పుడు నాకు గ్రుడ్డితనం లేదు. ఈ ఇంట్లో నా నేస్తం పిల్లి తీసుకున్నది" అని చెప్పింది కుక్క.

"పిల్లీ! నీ గ్రుడ్డితనం నేను తీసుకుంటాను యిచ్చెయ్యి" అని పిల్లి దగ్గరకు వెళ్ళి అతను బ్రతిమాలాడు.

"అరే! నేను ప్రస్తుతం గ్రుడ్డిగా లేను. ఒక చుంచుపిల్ల పుచ్చుకున్నది. అక్కడికి పో" అని చెప్పింది పిల్లి.

వెంటనే చుంచుపిల్ల దగ్గరకు వెళ్ళి గ్రుడ్డితనాన్ని తనకు యిచ్చివెయ్యమని ప్రార్థించాడు.

ఎవరు ఎప్పుడు వచ్చి ఈ గ్రుడ్డితనం తీసుకుంటారా అని చూస్తున్న చుంచుపిల్లను ప్రార్థించాల్సిన పని ఏముంది.

(58-వ పేజీ చూడండి)

"నిన్నరాత్రి తెగవాగుతున్నావేమిటి? మధ్యమధ్య 'దద్దమ్మ' అన్న మాటలు కూడా వినబడ్డాయి. నన్నుగురించి కాదు కదా."

"ఏడిశావు, అక్కడికి మహానువ్వొక్కడివే దద్దమ్మవైనట్టు. ఊరు గొడ్డుపోలేదు"



జిరాఫీ

బారెడేసి చారలూ, చారెడేసి మచ్చలూ

వింధ్యారణ్యంలో ఒక వెన్నెల రాత్రి తమాషా జరిగింది. ఒక పెద్ద పులి పొదమాటున పొంచి కూర్చుంది "ఎవరొస్తా రెవరొస్తా రెవరొస్తా రమ్మా" అనుకుంటూ.

ఆ పొదకి దగ్గర ఉన్న ఒక చెట్టు కొమ్మమీదనించి ఒక చిరుతపులి కూడా అలాగే పాడుకుంటూ నెమ్మదిగా వస్తోంది. వీరు వారినీ వారు వీరినీ చూడ లేదు—నీడల మూలాన. అంతలో ఒక లేడి వ రా కు గా వచ్చింది.

పొదలోంచి పెద్దపులి, చెట్టు మీదనించి చిరతపులీ లంఘించాయి. లేడి హడలిపోయి ఒక్కడుగు వెనక్కివేసింది. దాంతో పెద్దలిద్దరు ఎదురుబొదురుగా నిలిచారు. ఈ లేడి నాదంటే నాదని వాదించుకున్నారు వాదన తెగక పోట్లాడుకోవడం మొదలుపెట్టారు. పెద్దపులీ చిరుతపులీ పోట్లాడితే ఏది గెలుస్తుందో చూడాలని ఆ లేడికి చాల కాలంనించి సరదా ఉంది. ఇంత వరకూ ఏ లేడీ చూడలేదు కూడా.

కాస్సేపు చూసి, సరదాలమాట దేవుడెరుగులే అనుకుని, లేడి శరవేగంతో పరుగు లంకించుకుంది. ★

కుక్క విశ్వాసం

(48-వ పేజీ తరువాయి)

"నీ మెడలో ఒక తాడు కట్టి రెండవకొస నేను పుచ్చుకుంటాను. నన్ను అక్కడికి యిక్కడికి తీసుకొని వెళ్లు. నిన్ను చాలజాగ్రత్తగా చూచుకుంటాను" అని ధైర్యం చెప్పాడు.

ఎగిరి గంతులేసి సరే నన్నది చుంచుపిల్ల.

అంటూండగానే చుంచుపిల్లకు కంటిచూపు వచ్చింది. దాని మెడలో తాడుకట్టి రెండవకొస పట్టుకున్నాడు. ముందు చుంచు వెనక తాడుపట్టుకొని గ్రుడ్డివాడు ఆ యిల్లువిడిచి రోడ్డుమీదకు తప్పటడుగులు వేసుకుంటూ నడుస్తున్నాడు.

ఇదంతా సీతా, లలితా, కుక్క, పిల్లి వరండాలో నిలుచుని చూస్తున్నారు.

రోడ్డుమీద తప్పటడుగులతో తడుముకుంటూ దారిసరిగా తెలియక రాళ్లు కొట్టుకొని పడబోతూ మళ్లీ తమాయించుకొని తంటాలు పడుతున్నాడు అతను.

ఇదంతా చూస్తూ సీతా, లలితా జాలిపడ్డారు.

కాని ఎంతో కాలం నేస్తంగా వున్న కుక్కకు ఎక్కడలేని ఏడుపు వస్తున్నది. అంతకుముందు తనను పెట్టిన బాధలన్నీ మర్చిపోయింది. ఒక్క గంతులో ఆ గ్రుడ్డివాని దగ్గరకు వెళ్లింది. మళ్లీ వెనకటి నేస్తాలు. ఏడుస్తూ, గొంతు బొంగురు పోయేటట్లు కేకలు పెట్టారు ఆ పిల్లలు. కాని లాభంలేదు. కుక్క విశ్వాసం అలాంటిది. ★

54-వ పేజీలోని ప్రశ్నలకు జవాబులు

(1) జవాబు: రైల్వే టిక్కట్టు.

(2) జవాబు: 2 మైళ్లు. తర్వాత బయటకు రావటం మొదలుపెట్టుతుంది.

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7. Tiambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.